ఏడుపాయల జాతర టెండర్ల ఆదాయం రూ. 9.60లక్షలు

పాపన్నపేట, నవంబరు 26, ప్రభాతవార్త: మహాశివరాత్రి పర్వదినాలను పురష్కరించుకుని ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయంలో నిర్వ హించిన మహా టెండర్లు ద్వార ఆలయానికి రూ. 9.60 లక్షల ఆదాయం సమకూరింది. మంగళవారం ఆలయ కార్యాలయంలో ఈఓ చంద్రశేఖర్, ఇన్స్పెక్టర్ రంగారావు పలు క్రయవిక్రయాల వ్యాపారులకు వేలం నిర్వహిం చారు. వచ్చే ఫ్రిబ్రవరి నుంచి ఏప్రిల్ వరకు వినోదం, ఎగ్జిబీషన్ ఏర్పాటు చేసేందుకు వేలం వేయగా ఆలయానికి రూ. 9.60 లక్షల ఆదాయం సమకూరింది. గత సంవత్సరం కంటే వేలం పాటలో ఆలయానికి రూ. 49 వేల అధికంగా వచ్చాయి. అయితే ఆలయ వద్ద కొబ్బరి కాయల అమ్మకం, ఒడిబియ్యం పోగు చేసుకునేందుకు వేలం వేయగా గత సంవత్సరం కంటే తక్కువగా వేలం పాటలో వ్యాపారులు పాలుకగా వేలంను వాయిదా వేశారు. కొబ్బరి ముక్కలు పోగు చేసుకునేందుకు, చెప్పుల స్టాండ్ నిర్వహణ వేలంలో ఎవరు పాల్గొనకపోవడం అది సైతం వాయిదా వేశారు. వాయిదా వేసిన వేలంను త్వరలోనే నిర్వహిస్తామని ఈఓ పేర్కొన్నారు.

నర్సాపూర్‌లో బిజెవైఎం సభ్యత్వ సమావేశం

పాల్గొన్న రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంతోష్

నర్సాపూర్ నవంబరు 26 (ప్రభాతవార్త) : మంగళవారం బీజేవైఎం నర్సాపూర్ మండల్ అధ్యక్షులు రాజేష్ అధ్యక్షతన క్రియాశీల సభ్యత్వం సమావేశం నిర్వహించారు. సమావేశానికి బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు సంతోష్ ముఖ్య అతిథిగా హాజరై బీజేవైఎం క్రియాశీల కా సభ్యత్వాన్ని పరిశీలించారు. ఈఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేవైఎం క్రియాశీలక సభ్యత్వాలను చురుకుగా చేయాలని అన్నారు అధిక సంఖ్యలో సభ్యత్వాన్ని చేసి బీజేవైఎం బలోపేతం చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి భరత్. నర్సాపూర్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీకాంత్. బిజెవైఎం రాష్ట్ర నాయకులు అర్వింద్ వాల్దాస్. నర్సాపూర్ బిజెవైఎం ఉపాధ్యక్షులు ప్రవీణ్, లక్ష్మణ్. చారి, బీజేవైఎం జిల్లా నాయకులు అనిల్, రామచంద్రపూర్ బూత్ అధ్యక్షులు నాని, వేణు, నాగరాజు, దామోదర్, మహేష్,అఖిల్, వినయ్, నవీన్, పోచయ్య, రాకేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రైస్‌మిల్‌ను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేయాలి

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

కొల్చారం, నవంబరు 26, ప్రభాతవార్త: మండల పరిధిలోని పోతం శెట్టిపల్లి గ్రామ శివారులోని రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మంగళవారం నాడు పరిశీలించారు. అనంతరం కొల్చారంలోని సత్యసాయి బాయిల్డ్ రైస్‌మిల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు మాట్లాడుతూ జిల్లాలో ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేసి, రైతులకు సత్వరమే వారి బ్యాంకు అక్కౌంట్లలో డబ్బులు జమ చేయాల న్నారు. రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండాలని ఆదేశిం చారు. ధాన్యం తరలింపులో మిల్లర్ల అలసత్వాన్ని సహించమన్నారు. ధాన్యం లోడింగ్ అన్లోడింగ్ లో ఇబ్బంది కలగకుండా ఉండేందుకు మిల్లర్లు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కొల్చారం తహసిల్దార్ గఫార్ మియా, ఎంపీడీవో కృష్ణవేణి, కొల్చారం రెవిన్యూ ఇన్స్పెక్టర్ ప్రభాకర్, రెవెన్యూ సిబ్బంది నీరుడి షేకులు, ఎంపిఓ దైవ సుశీల్వ, ఐకెపి సిబ్బంది యాదగిరి, పుల్లబోయిన నర్సింలు, సబిత, రైతులు రాజు గౌడ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలి...

కొల్చారం, నవంబర్ 26,ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాల, కళాశాల విద్యార్థులకు, ప్రభుత్వ హాస్పిటల్లో రోగులకు నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. మంగళవారం కొల్చారంలోని కేజీవీబీ పాఠశాలలో కలెక్టర్ రాహుల్‌రాజ్ సందర్శించి వంటగదిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజు మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి లోటు పట్లు లేకుండా చూడాలన్నారు. వంట గది, వంట సామగ్రిని ఎపుడు శుభ్రంగా ఉంచాలని, కేజీవీబీ పాఠశాల సిబ్బందికి సుంచించారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి శ్రీరామ్, జిల్లా విద్యాధికారి రాధాకృష్ణ, తహసిల్దార్ గఫార్ మియా, ఎంపీడీవో కృష్ణవేణి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రభాకర్, కొల్చారం వైద్యాధికారి డాక్టర్ రమేష్ నాయక్, మండల విద్యాధికారి సత్యనారాయణ, కొల్చారం గ్రామంలో కార్యదర్శి అంజయ్య, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలన ప్రజా విజయోత్స పాట ఆవిష్కరణ

ప్రజాపాలన ప్రజా విజయోత్సవ పాటను ఆవిష్కరిస్తున్న దృశ్యం

కొమురవెల్లి, నవంబరు 26, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలపై మండల పరిధిలోని ఐనాపూర్‌కు చెందిన సాంస్కృతిక సారథి కవి గాయకులు పిన్నింటి రత్నం రచన గానంలో రూపొందించిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల పాటను జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ పాషా, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, డిపిఆర్ఓ పల్లవి చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సాంస్కృతిక సేన రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు, సారథి కళాకారులు టీం ఇంచార్జి బానోల్ గణేష్, జనగామ శంకర్, కెమిడి కనుకరాజు, పినుమల్ల సాంబయ్య, తిప్పర్తి శ్రీనివాస్‌లు, గడిపే బాలన్న, ముక్కిర సంపత్‌కుమార్, మావండ్లపల్లి చిరంజీవి, బొమ్మేర రవి, బీజ్జూరి చందు,ఏడవల్లి విజయ, పద్మ, స్వప్న, రంజాన్,మమత, చామంతి తదితరులు పాల్గొన్నారు.

మన ఊరిలో పనులను జాతర నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ మను చౌదరి

కొండపాక, నవంబరు 26, ప్రభాతవార్త : ప్రజలు రాజ్యాంగం గురించి తెలుసుకొని ఆచరించాల్సిన అవసరం ఉందని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌధరి అన్నారు. మంగళవారం దుద్దెడ గ్రామంలో నిర్వహించిన 75వ రాజ్యాంగ దినోత్సవం, ప్రజాపాలన, 2024 ప్రజావిజయోత్సవాలు, మనఊరిలో పనుల జాతర కార్యక్రమంలో అయన పాల్గొని మాట్లాడారు. 75వ రాజ్యంగ దినోత్సవం జరుపుకోవడం మనందరికి ఒక సుదినం అన్నారు. ఈజిఎస్ ద్వారా రైల్వే ట్రాక్ నుండి బందారం వరకు 1.5 కిలో మీటర్ల మట్టి రోడ్డు పనులను అయన ప్రారంభించారు. ప్రజాపాలన ఉత్సవాల్లో భాగంగా మంచిగా పని చేసిన గ్రామ పంచాయతీ మల్టీపర ప్స్ సిబ్బందిని, ఈజిఎస్ కూలీలను శాలువాలతో అయన ఘనంగా సన్మానించారు. గ్రామంలోని ప్రజలతో రాజ్యాంపై ప్రమాణం చేయించి రాజ్యాంగ పీఠికను చదివి వినింపిచారు. జిల్లాలో ఎంపికైన అన్ని అమృత్సర్ సరోవర్ సైట్లలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వసతులను పెంచెందుకు వ్యవసాయ, వ్యవసాయేతర పనులను చేపట్టడం జరిగిందన్నారు. గ్రామాల్లో ఉత్తమ సేవలు అందించిన పంచాయతీ కార్మికులను, 100 రోజుల పని దినాలను పూర్తి చేసుకకున్న ఈజిఎస్ కూలీలను, మొక్కలకు నీరు పోసి సంరక్షించి కాపాడిన వారిని సన్మానం చేయడం మరిచిపోలేని జ్ఞాపకమన్నారు. కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు, సెట్విన్ అధికారి అమినా, ఎంపిడిఒ వెంకటేశ్వర్లు, కార్యదర్శి చక్రపాణి, ఎఫ్ఎ కిష్టయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు. అదే విధంగా కుకునూరుపల్లి మండల పరిధిలోని కోనాయిపల్లిలో భూమి చదును కార్యక్రమం నిర్వహించారు. రవీంద్రనగర్‌లో మాజీ సర్పంచ్ వాసరి లింగరావు అధ్వర్యంలో పంచాయతీ కార్మికులను సన్మానించారు, జప్తినాచారంలో పశులపాక నిర్మాణానికి భూమి పూజ చేశారు. కుకునూరుపల్లి మండల పరిధిలోని కోనాయిపల్లిలో భూమిచదును కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమాల్లో మాజీ సర్పంచులు మిట్టపల్లి వసంత రుషి, కనకయ్య, నాయకులు రవీంర్, కార్యదర్శి కృష్ణ, పిట్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులను సన్మానిస్తున్న జిల్లా కలెక్టర్ మనుచౌదరి

రోడ్లను నిర్మించి గ్రామాల రూపురేఖలు మారుస్తా

మంత్రి దామోదర్ రాజనర్సింహా

పుల్‌కల్, నవంబరు 26, ప్రభాతవార్త: రోడ్లు నిర్మించి గ్రామీణ రోడ్ల రూపు రేఖలు మారుస్తానని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్ రాజనర్సింహా అన్నారు. మండలలోని కోడూర్ నుంచి అందోల్ మండలం కొండారెడ్డిపల్లి చౌరస్తా వరకు వయా కోడూర్ గిరిజన తండా, బొమ్మారెడ్డిగూడెం, లక్ష్మీసాగర్ మీదుగా 4.69 కోట్ల రూపాయలతో రోడ్డు పునరుద్దరణ పనులకు మంత్రి భూమి పూజ చేశారు. రోడ్డు నిర్మాణానికి సిఆర్ఆర్ పథకంలో ప్రత్యేక నిధులు మంజూరు చేయించినట్లు మంత్రి పేర్కొన్నారు. ప్రాదాన్యత క్రమంలో గ్రామీణ ప్రాంతాల్లో అవసరమైన మేరకు రోడ్లను నిర్మించేందుకు కృషిచేస్తానన్నారు. మండల కేంద్రమైన చౌటకూరు నుంచి మంజీర నది తీరం వరకు హత్నూ, దౌల్తాబాద్‌ల మీదుగా నర్సాపూర్ వెళ్లేందుకు ఉన్న మట్టి రోడ్డును బిటిటీ మార్చేందుకు 2.10 కోట్ల రూపాయలు మంజూరు చేయించినట్లు పేర్కొన్నారు. బండ్ల బాటగా ఉన్న చౌటకూరు ఫార్మేషన్ రోడ్డుకు బిటి రోడ్డుగా మార్చేందుకు ప్రజల వినతి మేరకు నిధులు మంజూరు చేయించానన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, అందోలు ఆర్‌డిఓ పాండు, కాంగ్రెస్ నాయకులు మల్లన్నగారి దుర్గారెడ్డి, లక్ష్మారెడ్డి, గోవర్ధన్, తిరుపతిరెడ్డి, నారాయణరెడ్డి, పడమటి యాదగిరి, మంగలి మహేష్, బోయిన శ్రీనివాస్ ముదిరాజ్, ఉదయ్‌కుమార్, గణపతి, ఇమ్రాన్ పాల్గొన్నారు.

మాసానిపల్లి-పోతిరెడ్డిపల్లి రోడ్డు పనులకు శంఖుస్థాపనచేస్తున్న మంత్రి దామోదర్ రాజనర్సింహా

అందోలులో రూ.4కోట్లతో రోడ్ల నిర్మాణం పనులు

జోగిపేట, నవంబరు 26,ప్రభాతవార్త: అందోలు మండలంలో రూ.4కోట్లతో నిర్మించనున్న రోడ్డు పనులకు మంగళవారం రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా శంఖుస్థాపన చేశారు. మాసానిపల్లి నుంచి పోతిరెడ్డిపల్లి వరకు రూ.2.38 కోట్లతో, రోళ్లపాడుచౌరస్తానుంచి గ్రామానికి రూ.1.40 కోట్లతో నూతనంగా రోడ్డు నిర్మాణం చేపడుతున్నారు. పనులను మంత్రి దామోదర్ కొబ్బరికాయలు కొట్టి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన వెంట అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ ఎస్.జగన్మోహన్‌రెడ్డి, జోగిపేట మార్కెట్ కమిటీ ఛైర్మన్ మక్త జగన్మోహన్‌రెడ్డి, జోగిపేట మున్సిపల్ ఛైర్మెన్ గూడెం మల్లయ్య, కౌన్సిలర్లు రంగ సురేష్‌గుప్త, సురెందర్‌గౌడ్, కొర బోయిన నాగరాజు, డాకూరి శంకర్, హరిక్రిష్ణగౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పట్లోల్ల ప్రవీన్ కుమార్, అక్సాన్‌పల్లి పిఏసిఎస్ ఛైర్మెన్ నరెందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శివరాజ్, డాకూరి వెంకటేశం, రోళ్లపాడు మాజీ సర్పంచు రాజశేఖ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి, ధనుంజయ్‌రెడ్డి, ఆర్డీవో పాండు, తహశీల్దారు విష్ణు సాగర్, మున్సిపల్ కమిషనర్ తిరుపతి, ఎంపిడివో రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ రచనలో అంబేద్కర్ ప్రధాన భూమిక

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

సంగారెడ్డి బ్యూరో, నవంబరు 26 ప్రభాతవార్త: ప్రజాస్వామ్య దినోత్సవం ప్రజాస్వామ్యం పట్ల అవగాహన పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుందని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. మంగళవారం కలెక్టర్‌కార్యాలయ సమావేశ మందిరంలో భారత రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్, సంబంధిత కలెక్టరేట్ వివిధ శాఖల అధికారులు సిబ్బందితో కలిసి జిల్లా కలెక్టర్ బి.ఆర్‌అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం 1949, నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని రచించారని, రాజ్యాంగ రచనలో అంబేద్కర్ ప్రధాన భూమిక పోషించారన్నారు. నేడు భారత రాజ్యాంగం ఆవిర్భవించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం మనకు ఎంతో గర్వ కారణమన్నారు. రాజ్యాంగ దినోత్సవాన్ని అన్ని జిల్లాల్లో మండల, పంచాయతీ కార్యాలయాల్లో, నిర్వహిస్తున్నామని చెప్పారు. ఏటా నవంబరు 26న రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహిస్తుమని తెలిపారు. ప్రజలు దేశ ఫలాలను పూర్తిస్థాయిలో పొందాలంటే.. బాల్యం నుంచే రాజ్యాంగ పాఠాలు బోధించాలి. మౌలిక లక్ష్య సాధన కోసం పీఠికను ప్రతిరోజు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించాలన్నారు. అనంతరం అధికారులు సిబ్బందితో కలిసి భారత రాజ్యాంగ దినోత్సవం ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో యూనస్, సంబంధిత వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్‌కు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్, తదితరులు

పకడ్బందీగా డాటా ఎంట్రీ

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

సంగారెడ్డి బ్యూరో, నవంబరు 26 ప్రభాతవార్త: మెదక్ మండలం ఎంపీడీవో కార్యాలయంలో సర్వే డేటా ఎంట్రీని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఆపరేటర్లకు తగు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సర్వే డేటా ఎంట్రీని పకడ్బందీగా చేయాలని ఏలాంటి తప్పులు లేకుండా చూడాలన్నారు. ప్రతి దరఖాస్తును ఒకటికి రెండుసార్లు సరిచూసుకొని ఎంట్రీ చేయాలన్నారు. ఏవైనా సందేహాలు ఉంటే ఉన్నతాధికారులకు వివరించాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ అంబేద్కర్ సేవలు మరువలేనివి

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబరు 26, ప్రభాతవార్త : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సేవలు మరువలేనివి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవ వేడుకలు మంగళవారం సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి స్మరించుకున్నారు. అనంతరం రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు ఉద్యోగులు ప్రతిజ్ఞ చేశారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భాన్ని పురస్కరించుకుని ప్రజలకు రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలను కలెక్టర్ తెలిపారు. "హమారా విధానం, సంవిధాన్ - హమారా స్వాభిమాన్" అనే నినాదంతో కార్యక్రమం సాగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు, ఆయన ఆవిష్కరించిన విలువలను గౌరవించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. కులమత బేధాలను పక్కన పెట్టి, దేశ అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. రాజ్యాంగంలోని పౌర హక్కులు ప్రతి ఒక్కరికీ సమానంగా చేరేలా చూడాల్సిన బాధ్యత మనందరిది అన్నారు. ఉద్యోగులు తమ విధులను కర్తవ్యంగా భావించి నిష్ఠతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పద్మజారాణి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, పాల్గొన్నారు.

ఉద్యోగులచే ప్రతిజ్ఞ చేయిస్తున్న కలెక్టర్

సమస్యల మయం టేక్మాల్ కస్తూర్బా వసతి గృహం

ప్రత్యేకాధికారి ఆకస్మిక తనిఖీలో వెలుగు చూసిన వైనం

టేక్మాల్, నవంబరు 26 ప్రభాతవార్త: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వసతి గృహాలను మండల ప్రత్యేక అధికారి, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య మంగళవారం టేక్మాల్ లోని బీసీ, ఎస్సీ గిరిజన ఆశ్రమ, కస్తూర్బా, మోడల్ వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా వసతి గృహాలలో కొంతమేరకు సమస్యలు ఉన్న కస్తూర్బా గాంధీ హాస్టల్లో అంతా సమస్యల మయం.. పర్యవేక్షకుల నిర్లక్ష్యం అన్నట్టు సమస్యలు దర్శనమిచ్చాయి. ముదిరిన బెండకాయలు, కుళ్లిపోయిన టమాటాలు , పండు వారిన కాకరకాయలు నిలువ ఉంచిన నీళ్లు పురుగులతో దర్శనమివ్వగా అపరిశుభ్రతతో ఉన్న వంట పాత్రలో చూసి మండల ప్రత్యేక అధికారి ఒక్కసారిగా ఇదేంటి ఇలా ఉన్నాయంటూ మండిపడ్డారు. వారానికి సరిపడా కూరగాయలను ఒకేసారి తీసుకొని పెడితే ఇలా కూలిపోవా మరి అంటూ మంది పడ్డారు. సంబంధిత కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని అన్నారు. వసతి గృహాల పనితీరును చూస్తూ విద్యార్థులను పలకరిస్తే మీరు వస్తున్నారని తెలిసి నాణ్యమైన భోజనం పెడతారు. సార్ లేదంటే బాగోలేని ఆహారం ఇస్తుండడంతో అనారోగ్యం పాలై వాంతులు విరోచనాలతో జ్వరం వచ్చిన సంఘటనలు చాలా ఉన్నాయి. ఆహారం సరిగ్గా పెట్టడం లేదని చాలా మంది విద్యార్థులు ఇందులో నుంచి వెళ్లిపోయారని మా సమస్యలు పట్టించుకునే వారే లేరు అంటూ వారి ఆవేదనను మండల ప్రత్యేక అధికారి ముందు ఉంచారు. కస్తూర్బా అంతా సమస్యల మయంతో ఉందని అధికారి ముందు ఉంచడంతో ఆ అధికారి నివ్వెర పోయారు. వసతిగృహ అధికారులను చూసి సమస్యలను చెప్పడానికి విద్యార్థులు వెనుకడుగు వేశారు. కొంతమంది పిల్లల సంరక్షకులు హాస్టల్ అంతా సమస్యల మయంగా ఉందని ఎవరు పట్టించుకోవడంలేదని మండల ప్రత్యేక అధికారి దృష్టికి తీసుకొచ్చారు. ఇంత నిర్లక్ష్యంగా ఉంటే ఎలా అంటూ కస్తూర్బా గాంధీ ప్రత్యేక అధికారి బాలమనిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన బదిలీల్లో అధ్యాపకులు బదిలీ కావడంతో వారి స్థానాల్లో అధ్యాపకులు రాకపోవడంతో ఖాళీగా ఉన్నాయి . వాటి స్థానాలను తాత్కాలికంగా ఉపాధ్యాయులను సర్దుబాటుచేసి విద్యా బోధన జరిగే విధంగా చూడాలని మండల విద్యాధికారి సుజాతకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు వసతి గృహాల పరిశుభ్రతతో కలిగి ఉండాలని ఇందుకు పర్యవేక్షకులు పూర్తి బాధ్యత వహించాలని అన్నారు.

కస్తూర్బా హాస్టల్ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తానని మండల ప్రత్యేక అధికారి యాదయ్య అన్నారు. ఇందులో టేక్మాల్ తాసిల్దార్ తులసిరామ్ ఎంపీడీవో విట్టల్, హాస్టల్ వార్డెన్లు బాబు, లలితా బాయ్, బాలమని, లక్ష్మి ,టేక్మాల్ పంచాయతీ కార్యదర్శి రాకేష్‌లతో పాటు తదితరులు ఉన్నారు.

కస్తూర్బా వసతి గృహంలో కూరగాయలను పరిశీలిస్తున్న దృశ్యం

మాట్లాడుతున్న సీపీ అనురాధ

విధి నిర్వహణలో అలసత్వం వద్దు

సిపి డా॥ అనురాధ

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి: గర్ల్స్, ఉమెన్ మిస్సింగ్ కేసులలో దరఖాస్తురాగానే వెంటనే కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించి ట్రేస్ ఔట్ చేయాలని..మిస్సింగ్ కేసులలో ఎలాంటి అలసత్వం వహించొద్దని సీపీ డాక్టర్ అనురాధ సూచించారు. సీపీ కార్యాలయంలో మంగళవారం పెండింగ్ కేసులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఈఐఆర్‌లో ట్రేస్ అవుట్ అయినా మొబైల్ పోన్లను వెంటనే రికవరీ చేసి సంబంధిత బాధితులకు అప్పగించాలన్నారు. డిసెంబరు 14న జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్‌లో లిస్ట్ అవుట్ చేసిన కేసులన్ని డిస్పోజల్ చేయాలన్నారు. ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న బెల్టుషాపులపై నిఘాపెట్టి కేసులు నమోదు చేయాలన్నారు. బెల్టుషాపులు నిర్వహించకుండా సంబంధిత వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. కేడీలు, డిసిలు, రౌడీలు, అపరచిత వ్యక్తులపై నిఘా పెట్టడంతో పాటు కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. డయల్ 100 కాల్‌కు వెంటనే స్పందించాలన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు,పేకాట, జూదం, తదితర వాటిపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. ప్రతి అధికారి నిజాయితీగా విధులు నిర్వహించాలని..విధి నిర్వహణలో అలసత్వం వహించొద్దన్నారు. విధి నిర్వహణలో అలసత్వం వహించే వారిపై శాఖపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో వివిధ విభాగాల పోలీసు అధికారులు మల్లారెడ్డి, మధు, పురుషోత్తంరెడ్డి, సతీష్, యాదగిరి, రవీందర్, సుమన్‌కుమార్, శ్రీనివాస్, కిరణ్, శ్రీధర్‌గౌడ్, రామకృష్ణ, కమలాకర్ పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని అందరూ చదవాలి

సంగారెడ్డి జిల్లా ఎస్పీ రుపేష్

సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబరు 26, ప్రభాతవార్త : సంగారెడ్డి జిల్లా కేంద్ర అంబెడ్కర్ స్టడీ సర్కిల్‌లో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు పంబల దుర్గా ప్రసాద్ అధ్యక్షతన 75 వ రాజ్యాంగ దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రూపేష్ పాల్గొన్నారు. ఎస్పీ చేతులమీదుగా భారత రాజ్యాంగ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రూపేష్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని అందరూ చదవాలని సూచించారు. రాజ్యాంగం వల్లే దేశం సుభిక్షంగా, ప్రశాంతంగా ప్రజలు ఉంటున్నారంటే దానికి మూలం అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే అన్నారు ,రాజ్యాంగ విలువలకు కట్టుబడి అందరు జీవించాలని దేశ సమగ్రత, ఐక్యతను ప్రతి ఒక్కరూ చాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ పి. రామారావు,పోటీ పరీక్షల కన్వీనర్ కె. కృష్ణ కుమార్ మరియు మానిటరింగ్ మెంబెర్ దుర్గాప్రసాద్, అంబెడ్కర్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు కొండాపూర్ జగన్, కోటయ్య, నాగయ్య, అనంతరామ్, విజయరావు, బక్కన్న, రాజు, ,జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సునీత. మాజీ ఎంపీపీ అశోక్,ప్రధాన కార్యదర్శి సంచుల ప్రవీణ్, జోగ్యల్ల రాజు, మహిళలు, మేధావులు, కళాశాల విద్యార్థినులు,మరియు స్టడీ సర్కిల్ విద్యార్థులు పాల్గొన్నారు.

రాజ్యాంగం గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి

-సివిల్ జడ్జ్ ప్రియాంక

మాట్లాడుతున్న సివిల్ జడ్జ్ ప్రియాంక

గజ్వేల్ టౌన్, నవంబరు 26 (ప్రభాతవార్త): రాజ్యాంగం గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని గజ్వేల్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ బి. ప్రియాంక అన్నారు. మంగళవారం మండల్ లీగల్ సర్వీస్ కమిటీ, బింగి భాస్కర్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇటిక్యాలలో నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవంలో మాట్లాడుతూ సుదీర్ఘకాలం పరాయి పాలనలో మగ్గిన దేశం భారతదేశం ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ ఫలితాలతో 1947 ఆగస్టు 15న స్వతంత్ర భారత్‌గా అవతరించిందన్నారు. ఆ తర్వాత ప్రతి స్వతంత్ర దేశానికి ఒక రాజ్యాంగం వుండాలి, రాజ్యాంగం అంటే దేశానికి, ప్రజలకు, ప్రభుత్వానికి కరదీపిక వంటిది అన్నారు. ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాల కంటే భారత రాజ్యాంగం ఉన్నత విలువ



తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న సీపీఎం నాయకులు

లేబర్ కోడ్‌ను రద్దు చేయాలి

వెల్దుర్తి, నవంబరు 26,ప్రభాతవార్త: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరుకు నిరసనగా మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో తహసిల్దార్ కృష్ణకు వివిధ డిమాండ్లతో పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా కంపెనీలో పనిచేస్తున్న కార్మికులకు. ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు అలాగే మధ్యకాలంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు కార్మికులకు ఎలాంటి న్యాయబద్ధమైనది లేదని వారన్నారు. మూడోసారి కేంద్రంలో అధికారం కూర్చున్న ప్రభుత్వం రైతులకు నల్ల నల్లచట్టాలు తెచ్చి మోసం చేస్తుందని అందుకు తక్షణమే చట్టాన్ని ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు అలాగే కార్మికులకు చాప కింద నీరులా కార్మికులపై లేబర్ కోడ్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఎందుకు స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గౌరీ కార్మికులు నరసింహులు బాబు లక్ష్మణ్, కృష్ణ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణ సంఘం మండల కార్యవర్గం ఎన్నిక

నూతనంగా ఎన్నికైన నాయిబ్రాహ్మణ కార్యవర్గం

హత్నూర నవంబరు 26, ప్రభాతవార్త : హత్నూర మండల నాయి బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎనుకున్నారు. గౌరవ అధ్యక్షులు ఎల్లేష్ నాయి, అధ్యక్షులు వీరేశం నాయి, ఉపాధ్యక్షులు రాములునాయి, ప్రధాన కార్యదర్శి లింగం నాయి, వర్కింగ్ ప్రెసిడెంట్ బిక్షపతినాయి,కోశాధికారి లక్ష్మణ్‌నాయి, ఉప కోశాధికారి వీరస్వామినాయి, ముఖ్యసలహాదారులు నర్సింలు నాయి, వెంకటయ్యనాయి, కార్యదర్శులు దుర్గయ్య నాయి, వెంకటేష్ నాయి మహేష్ నాయి, కార్య నిర్వాహకులు అనిల్ నాయి, రమేష్ నాయి,రాజేష్ నాయి, సలహాదారులు.. నరేందర్ నాయి,యాదుళ్ళ నాయి,నరేష్ నాయి, నర్సింలు నాయి,విటలేష్ నాయి, భాగయ్య నాయి,వెంకటేష్ నాయి,శంకర్ నాయి, లింగం నాయి,నాగరాజు నాయి,భూషణంనాయి, రమేష్‌నాయి శ్రీనునాయి, కృష్ణనాయి, గోపాల్ నాయి, శివనాయి, బాలరాజునాయి, గోపాల్‌నాయి, రాజునాయిలు ఎన్నికయ్యారు

పశువుల పెంపకంలో జాగ్రతలు తీసుకోవాలి

మండల పశువైద్యాధికారి వీరేశం

కొల్చారం, నవంబరు 26, ప్రభాతవార్త: కొల్చారం మండల పరిధిలోని అంసాన్ పల్లి గ్రామంలో పాడి రైతులు తమ పశువుల పెంపకం పోషణలో తగు జాగ్రతలు తీసుకోవాలని కొల్చారం మండల పశువైద్యాదికారి వీరేశం అన్నారు. మంగళవారం జిల్లా పశుఘణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశు సంవర్ధక శాఖ సహకారం తో అంసాన్ పల్లి గ్రామం లో నిర్వహించిన పశువైద్య శిభిరం లో అయన పాల్గొని పశువులకు గర్భస్త పరీక్షలు నిర్వహించి తగిన. మందులు అందజేశారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు పశుపోషణ పై అవగాహనా కలిపిస్తూ పాడి పశువులు పెయ్యాలు సకాలంలో ఎదకు వచ్చేలా మరియు చుడి కట్టేలా చూడాలని అన్నారు. ప్రతీ పశువుకు వ్యాధి నిరోధక టీకాలు వేయించు కోవాలని దూడల పోషణ గురుంచి వివరించారు. ఈ సందర్భంగా శిభిరంలో 28 పశువులకు గర్భస్థ పరీక్షలు 8 పశువులకు సాధారణ చికిత్సలు.6 పశువులకు గార్భాదారణ టీకాలు.21 దూడలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగింది. అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ శ్రీనివాస్ రెడ్డి, విఏ గట్టయ్య వి.ఎల్. ఓ వేణు మైపాల్ గోపాల మిత్రులు ప్రవిణ్,శ్రీకాంత్, మానయ్య, దీపక్ పాడి రైతులు తదితరులు ఉన్నారు.

సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

గజ్వేల్ టౌన్, నవంబరు 26 (ప్రభాతవార్త): ప్రజా ఉద్యమాలే ఊపిరిగా నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ సిపిఎం సిద్దిపేట జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు బండ్ల స్వామి పిలుపునిచ్చారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా బండ్ల స్వామి మాట్లాడుతూ గజ్వేల్ పట్టణంలోని సీతారాం ఏచూరి ప్రాంగణం కోల అభిరాం గార్డెన్‌లో డిసెంబరు 1, 2 తేదీలలో జరిగే సిపిఎం పార్టీ జిల్లా మహాసభలకు అన్ని రంగాల కార్మికులు, ప్రజలు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఇరబోయిన సురేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ అంకం రవిరాజ్, యూనియన్ నాయకులు గోదాల అశోక్, ఎండి.సద్దాం, కామల మల్లేశం, కార్మికులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

సిర్గాపూర్, నవంబరు 26, ప్రభాతవార్త: మన ఊరిలో పనుల జాతర కార్యక్రమాన్ని పురస్కరించుకుని మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఎన్ఆర్ఈజిఎస్ నిధులతో నిర్మించే పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. మండల కేంద్రమైన సిర్గాపూర్‌తో పాటు ఆయా గ్రామాలకు మంజూరైన 25వేల వాటర్ హార్వేస్టింగ్ స్ట్రేక్చర్‌లను ఎస్సీ వసతి గృహంలో ఎమ్మెల్యే భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభిచారు. 75వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజలచే ఎమ్మెల్యే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాకేష్ శెట్కార్, చంద్రశేఖర్‌రెడ్డి, తాహిర్ అలీ, రమేష్ చౌహాన్, వినోద్ పాటిల్, పండరిరెడ్డి, యాదవరెడ్డి, స్వప్న శంకరయ్య, నందు పాటిల్, భూమ్‌గొండ, శివకాంత్ పాటిల్, సంగమేశ్ పాటిల్, సాయి చరణ్, గుత్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మాల కమిటీ మండల అధ్యక్షుడిగా తుకారాం

సిర్గాపూర్, నవంబరు 26, ప్రభాతవార్త: మండల మాల సంఘం కార్యవర్గాన్ని మంగళవారం తాలుకా మాల కమిటి అధ్యక్షులు విశ్వనాథ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. నల్లవాగు అతిథి గృహంలో నిర్వహించిన మాలల సమావేశంలో నూతన కమిటిని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా జి తుకారం, ఉపాధ్యక్షులుగా సాయిలు, ప్రధాన కార్యదర్శిగా బాలయ్య, సంయుక్త కార్యదర్శిగా పిరప్ప, కోశాధికారిగా అశోక్, కార్యవర్గ సభ్యులుగా వంకర్ వాసర్, భీమయ్య చీమలపాడు, అర్జున్ పొట్టి, బి తుకారం అంతర్గ, కృష్ణ నల్లవాగు, రవి వాగ్దల్, నగేష్, సలహాదారులుగా హెచ్ యాదగిరి, పెంటారాజ్, ఎం రమేష్, సాంసాన్, , తుకారం, హెచ్ సాయిలు, నర్సింలు, పాపయ్యలను ఎన్నుకున్నారు.

కడ్పల్‌లో రాజ్యంగ దినోత్సవం

సిర్గాపూర్, నవంబరు 26, ప్రభాతవార్త: మండల పరిధిలోని కడ్పల్‌లో మంగళవారం 75వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలో మన ఊరిలో జాతర కార్యక్రమాన్ని పురస్కరించుకుని పారిశుధ్య కార్మికులకు, ఉపాధి హామిలో 100 రోజులు పనిచేసిన ఉపాధి కూలీలను పంచాయతీ కార్యదర్శి యాదవ్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, నారాయణరెడ్డి, గాండ్ల రాములు, చాకలి సాయిలు, లక్ష్మయ్య, అనంత్‌రెడ్డి, దుర్గయ్య పాల్గొన్నారు.

బండ్లగూడ కార్పొరేషన్‌ను సందర్శించిన మున్సిపల్ కమిషనర్ శ్రీదేవి

నార్సింగి, నవంబర్ 26 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌ను మంగళవారం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ అండ్ డైరెక్టర్ డాక్టర్ టి.కె.శ్రీదేవి తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆమె శానిటేషన్, ట్రేడ్‌లైసెన్స్, ఇంటిపన్నులు, ఎల్ఆర్ఎస్ అంశాలపై సమీక్ష నిర్వహించారు. అనంతరం కార్పొరేషన్ పరిధిలోని సాలీడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రీసోర్స్ పార్కును పరిశీలించారు. కంపోస్ట్ పద్దతి ద్వారా ఎవరువు తయారు చేసే ప్రక్రియను మరింత మెరుగు పర్చాలని సం బంధిత అధికారులను ఆదేశించారు.

నర్సాపూర్లో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థులు

చిన్నశంకరంపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో...

నవాబుపేటలో జరిగిన కార్యాక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సిఇఓ

గ్రామ గ్రామాన ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

చిన్నశంకరంపేట, నవంబర్ 26,ప్రభాతవార్త: మనిషికి హృదయం ఎలాంటిదో దేశానికి రాజ్యాంగం అలాంటిదని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శశిధర్ అన్నారు. భారత రాజ్యాంగం ఆమోదించి 75 సంవత్సరాల పూర్తయిన సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు భారత రాజ్యాంగంపై అవగాహన కల్పించారు. అనంతరం అంబేద్కర్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రసాద్‌రావు, వేణుమాదవ్, విక్రమ్, సరళ, ప్రణీత పాల్గొన్నారు.

బిజెపి ఆధ్వర్యంలో...

సంగారెడ్డి మున్సిపాలిటి నవంబరు 26,ప్రభాతవార్త

బిజెపి జిల్లా కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవాన్ని గోదావరి అంజిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా, దేశం గర్వించదగ్గ రాజ్యాంగాన్ని రూపకల్పన చేసిన మహనీయులను స్మరించుకున్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. కార్యక్రమం రాజ్యాంగ పుస్తక ప్రదర్శన మన రాజ్యాంగ ప్రాముఖ్యతను తెలియజేస్తూ, రాజ్యాంగ పుస్తకాన్ని ప్రదర్శించే కార్యక్రమాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎడ్ల రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు పోవారం రాములు ,వెంకట నరసింహారెడ్డి మున్సిపల్ కౌన్సిలర్స్ మండుల నాగరాజు, కసిని వాసు అసెంబ్లీ కో కన్వీనర్ మల్లేశం, శ్రీనివాస్ గుప్తా ,జిల్లా కార్యాలయ కార్యదర్శి దోమల విజయకుమార్, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి గౌడ్ జిల్లా కార్యదర్శి ఎల్లన్న, పట్టణ అధ్యక్షులు ద్వారకా రవి ,నరేష్ నాయకోటి రాములు, శ్రీనివాస్ రెడ్డి, శివ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

హత్నూర మండలంలో...

హత్నూర నవంబరు 26, ప్రభాతవార్త : రాజ్యంగ దినోత్సవాన్ని హత్నూర మండలంలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ అధికారులు వివిధ గ్రామాలలో జరిగిన కార్యక్రమాలలో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమృత్ సరోవర్ గ్రామంగా ఎన్నికైన నవాబుపేట గ్రామంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సిఇఓ స్వప్న, ఎంపిడిఓ శంకర్,ఎంపిఓ గౌస్ తదితరులు పాల్గొని గ్రామానికి మంజూరైన ఉపాదిహమీ పథకం పనిని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఉపాధి పనిలో వందరోజులు పనులు పూర్తి చేసుకున్న వారికి సన్మానించారు. కార్యక్రమంలో ఇజిఎస్ ఎపిఓ, పంచాయతీ కార్యాదర్శి రాకేష్‌కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్‌లో...

నర్సాపూర్, నవంబరు 26.(ప్రభాతవార్త) : తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కాలేజీ, బాయ్స్1 పాఠశాలలో మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ స్వీకరణకు గౌరవం తెలియజేయడం దాని ప్రాముఖ్యతను విద్యార్థులకు అవగాహన కలిగించడం జరిగింది. విద్యార్థులు రాజ్యాంగంపై అద్భుతమైన ప్రసంగాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థినులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో...

గజ్వేల్, నవంబరు 26 (ప్రభాతవార్త): డాక్టర్ బిఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం గజ్వేల్‌లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్ యాదవ్ మాట్లాడుతూ రాజ్యాంగంపై ప్రతి పౌరునికి ఆలోచన, అవగాహన ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు యెల్లు రారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కుడిక్యాల రాములు, జిల్లా కార్యదర్శి మన్నె శశిధర్‌రెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నత్తి శివకుమార్, మహిళా విభాగం జిల్లా కార్యదర్శి సుమతి, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి మర్కంటి ఏగొండ, బిజెవైఎం జిల్లా నాయకుడు మఠం మహిపాల్‌యాదవ్, గజ్వేల్ పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి అయిల మహేందర్, ఉపాధ్యక్షుడు మాడ్గురి నర్సింహ, చెప్యాల వెంకట్‌రెడ్డి, కోశాధికారి హరికుమార్, కిసాన్‌మోర్చా పట్టణ అధ్యక్షుడు కరుణాకర్, మహిళా మోర్చా అధ్యక్షురాలు చిలివేరి కుంకుమరాణి, ఉపాధ్యక్షురాలు మంతూరి మమత, ఓబిసి పట్టణ ఉపాధ్యక్షుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



గజ్వేల్‌లో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బిజెపి నాయకులు

లింగంపల్లిలో...

చౌటకూరు, నవంబరు 26, ప్రభాతవార్త: ఉమ్మడి పుల్‌కల్ మండలంలోని ఆయా గ్రామాల్లో మంగళవారం 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజ్యాంగ పీఠికపై ప్రమాణం చేయించారు. అంబేద్కర్ యువజన సంఘాలతో పాటు ఆయా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి, చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పుల్‌కల్, చౌటకూరు తహసీల్దర్ కార్యాలయాల్లో తహసీల్దార్‌లు కృష్ణ, మన్నె కిరణ్‌కుమార్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

చిక్రియాలలో రేషన్ డీలర్ ఉప్పరి దేవదాస్, లింగంపల్లిలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు బేగరి రాజుల ఆధ్వర్యంలో యువకులుఅంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రభాకర్‌రెడ్డి ఎస్ భూమయ్య, సూలామతి, శ్రీనివాస్‌రెడ్డి, మొగులయ్య, కృష్ణయ్య, పవన్‌కుమార్, రాజు, రవీందర్, మోతీలాల్, శ్రీనివాస్‌చిట్కుల, బోడపట్ల ఆనందం పాల్గొన్నారు.

బిహెచ్ఇఎల్‌లో...

రామచంద్రాపురం, నవంబరు 26,ప్రభాతవార్త: భారత రాజ్యాంగ దినోత్సవాన్ని, గబ్బార్సాముండ జయంతిని బిహెచ్ఈఎల్‌లో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. బీహెచ్ఈఎల్ ఎస్బిఐ బ్యాంక్ చౌరస్తా నుంచి అంబేద్కర్ స్టేడియం వద్ద అంబేద్కర్ విగ్రహం వరకు వాగ్దాన్ నిర్వహించారు. కార్యక్రమంలో ఈడి శ్రీనివాస్ రావు, జిఎం హెచ్ఆర్ శ్రీనివాసరావు, ఏజీఎం హెచ్ఆర్ అమిత్‌కుమార్, బేల్ ఉన్నతాధికారులు, అయా అసోసియేషన్ నేతలు, యూనియన్ ప్రతినిధులు, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వివక్ష లేని ఓటు హక్కు కల్పించింది భారత రాజ్యాంగమే

తెలంగాణ అడ్వకేట్ జేఏసీ నాయకులు పులిగారి గోవర్ధన్‌రెడ్డి

ముషీరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త: నాగరిక దేశాలమని తమకు తామే కితాబిచ్చుకునే అమెరికా, బ్రిటన్ వంటి దేశాల లోని పౌరుల సైతం పొందలేని వివక్షలు లేని ఓటు హక్కును మన దేశంలో ప్రతి భారతీయ పౌరునికి కల్పించిన ఘనత భారత రాజ్యాంగానిదేనని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి కొనియాడారు. మంగళవారం 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు అంబేద్కర్ విగ్రహం వద్ద న్యాయ వాదుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ అనిబిసెంట్ మరియు మోతీలా ల్ నెహ్రూ అధ్యక్షతన రాజ్యాంగాన్ని రచించటం జరిగిందని, స్వాతంత్ర్యానంతరం రాజ్యాంగ రచన డ్రాఫ్టింగ్ కమిటీకి బిఆర్ అంబేద్కర్ అధ్యక్షతన రచించబడ్డ రాజ్యాంగం 1949, నవంబర్ 26న ఆమోదంపొంది, 1950 జనవరి 26న ఆవిష్కరించబ డిందని గుర్తు చేశారు. స్వాతంత్ర్య సమరయోధులైన నాయకులు ఏ హక్కుల కోసం బ్రిటీష్ వారితో పోరాడారో, ఆ హక్కులన్నీ రాజ్యాంగం మనకు అందించిందని తెలిపారు. దేశ పౌరులందరికీ రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులు తెలిసినప్పటికీ వాటి అమలు, రాజ్యాంగ పరిరక్షణ బాధ్యత న్యాయవాదులు, న్యాయ వ్యవస్థపైనే ఉంటుందని అన్నారు. రాజ్యాంగ రచనలో భాగస్వాములైన నాయకులకు, న్యాయవాదులకు నమస్సులు తెలియ చేస్తున్నామని పేర్కొన్నారు.

ఇందిపార్కు సబ్‌స్టేషన్ పరిధిలో నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హైదరాబాద్, నవంబరు 26,ప్రభాతవార్త:

విద్యుత్ మరమ్మతుల్లో భాగంగా మంగళవారం పలు ప్రాంతాలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సైఫాబాద్ డివిజ న్ -1 ఏడీఈ వినోద్‌కుమార్ ఓప్రకటనలో తెలిపారు. 11కెవి మెయింటనెన్స్,ఎబి స్విచ్చెస్, ట్రీ కటింట్ వర్క్,మరమ్మతు పనుల చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందిరాపార్కు సబ్‌స్టేషన్ పరిధిలోని గగన్‌మహాల్ ఫీడర్ పరిధిలో లోయర్ ట్యాంక్‌బండ్ ఏరియా, గగన్‌మహాల్ కాలనీ ఏరియా, బారఫ్‌బాగ్, సాదురాం ఐఆసుపత్రి ఏరియా, బాదంగల్లీ, భారత్‌గ్యాస్ గోడౌన్, దోమ ల్‌గూడ మార్కెట్ ప్రాంతాల్లో ఉదయం 10గంటల నుంచి మధ్యా హ్నం 1గంటల వరకు విద్యుత్ నిలిపివేయనున్నట్లు తెలిపారు. అలాగే మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటలవ రకు ఇందిరాపార్క్ సబ్‌స్టేషన్ పరిధిలోని ఏవీ కాలేజీ ఫీడర్ పరిధిలో గల గగన్‌మహాల్ ఏరియా, పోలీస్ అవుట్‌పోస్టు, బాల సాయిబాబా టెంపుల్ ఏరియా, పిజెఆర్ రెసిడెన్సీ,ఏవీ కాలేజీ ఏరియా, బాదమ్‌గల్లీ, జ్యోతి మార్కెట్ ఏరియా ప్రాంతాల్లో విద్యుత్ నిలిపివేయనున్నట్లు తెలిపారు

రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం

చార్మినార్,నవంబరు 26 ప్రభాతవార్త :

హైదరాబాద్ పాతబస్తీ సర్కిల్ మూడు రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా పురానాపూల్ గల్బవీధికి చెందిన పుస్తె శ్రీ కాంత్ నియమితులయ్యారు.పురానాపూల్‌లో మంగళవారం జరిగిన సర్కిల్ మూడు రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం సమా వేశంలో పాతనగరానికి చెందిన రేషన్ డీలర్లు పుస్తె శ్రీ కాంత్‌ను సర్కిల్ మూడు రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా కొత్త అధ్యక్షులు పుస్తె శ్రీ కాంత్ మాట్లాడుతూ రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారం కోసం అన్ని విధాల కృషి చేస్తానని తెలిపారు. త్వరలో అసోసి యేషన్ పూర్తి కార్యవర్గాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలియజేశారు. సమావేశంలో తెలంగాణ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం కోశాధికారి పి.నాగరాజు,జై కిషన్,డీలర్లు పాల్గొన్నారు.

దీపాంకర్ పాల్‌కు సేవా రత్న అవార్డు ప్రధానం

చార్మినార్,నవంబరు 26 ప్రభాతవార్త : పాతబస్తీ ఘాన్సీ బజార్‌కు చెందిన తెలంగాణ బెంగాలీ సమితి అధ్యక్షులు దీపాం కర్ పాల్‌కు సేవా రత్న అవార్డు లభించింది.భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం నగరంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ ఇంటలెక్చల్ ఫోరమ్ తరుపున దీపాంకర్ పాల్‌కు సేవారత్న అవార్డును తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, జస్టీస్ నారాయణ, జస్టీస్ చంద్రయ్య, తెలంగాణ ఇంటలెక్చల్ ఫోరమ్ అధ్యక్షులు రాజ్ నారాయణ ముదిరాజ్‌లు ప్రధానం చేశారు.

కాంట్రాక్టర్లతో మేయర్ సమావేశం

నిజాంపేట్, నవంబరు 26, ప్రభాతవార్త

మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన నిజాంపేట్ మున్సి పల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ సాబేర్ అలితో కలిసి మంగళవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిజాంపేట్ మున్సి పల్ కార్పొరేషన్ ఆయా డివిజన్ల పరిధిలో పలు నిర్మాణ అభివృద్ధి పనులకు గానూ వారికి అందవలసిన బకాయిలు (పేమెంట్స్) కొరకు అధ్యక్షుడు హరినాథ్ ఆద్వర్యంలో మేయర్, కమీషనర్‌కి వివరించడం జరిగింది. వారు సానుకూలంగా స్పందించిన ఇతర అధికారులతో మాట్లాడి వారికి రావల్సిన బకాయిలు త్వరలోనే అందించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. అదే విధంగా పెండింగ్ దశలో ఉన్న పనులపై ఆరా తీసి పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించడం జరిగింది. ఈ సమావేశంలో కార్పొరేటర్ లక్ష్మీ కుమారి, ఎస్.ఈ సత్యనారాయణ, ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిషేదిత అల్పాజోలమ్ విక్రయించేందుకు యత్నించిన వ్యక్తి అరెస్ట్

అఫ్జల్‌గంజ్, నవంబరు 26ప్రభాతవార్త: నిషేధిత అల్పాజోలమ్ విక్రయించేందుకు యత్నించిన ఓ వ్యక్తిని అఫ్జల్‌గంజ్‌పోలీసు లు నార్కోటిక్ డ్రగ్స్ విభాగం అధికారులు అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి 500 గ్రాముల అల్పాజోలమ్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈఘటనకు సంబంధించి ఇన్‌స్పెక్టర్ రవినా యక్ తెలిపిన వివరాల ప్రకారం..ఎంజిబిఎస్‌లోని35తో అన్ని ప్లాటు ఫారాల వద్ద ఈనెల 25తేదిన అఫ్జల్‌గంజ్ పోలీసులు విస్తృత్తంగా సోదాలు నిర్వహించారు. గుర్తు తెలియని వ్యక్తి వద్ద ఉన్న తెల్లని సంచిలో 500గ్రాముల విలువ చేసే అల్పా జోలమ్‌మత్తు ముందు ఉన్నట్లు గుర్తించి అతన్ని అదుపులోకి తీసుకున్నారు.రంగారెడ్డి జిల్లా నందిగామ ప్రాంతానికి చెందినఅగ్గి అశోక్‌గౌడ్(53)తోపాటు మత్తు పదార్థాన్ని స్వాధీ నం చేసుకున్నారు.అతని బంధువు నిజామాబాద్‌కు చెందిన బోధన్‌కు చెందిన రాజాగౌడ్ మరోమహిళా ఆచూకీ కోసం గాలిస్తున్నట్లు చెప్పారు.ఈ కేసును అఫ్జల్‌గంజ్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

యాజమానిని నమ్మించి మోసం చేసిన వ్యక్తుల అరెస్టు

బేగంబజార్, నవంబరు 26ప్రభాతవార్త: ఆశ్రమించి ఉపాధి చూపించిన వ్యక్తిని నమ్మించి అక్రమంగా వస్తువులను అమ్మకా లు చేస్తున్న ఇద్దరు వ్యక్తులను మంగళ్‌హాట్ పోలీసులు అరెస్ట్ చేసి సుమారు 17లక్షల,30వేల విలువ సోత్తుతోపాటు నగదు ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.ఇన్‌స్పెక్టర్ ఎం.మహేష్‌కథనం ప్రకారం... జీన్సి చౌరాహి ప్రాంతానికి చెందిన శ్రావణ్‌కుమార్ స్థానికంగా కైరా కిచెన్ హార్డ్‌వేర్ వ్యాపారంచేస్తున్నాడు.అయితే రాజస్థానీ రాష్ట్రం జోలార్ జిల్లా జశ్వంత్‌పురా ప్రాంతానికి చెందిన అకా ష్‌కుమార్(20),గుజరాత్‌రాష్ట్రం బాపిడి ప్రాంతానికి చెందిన పియూష్(19)లను షాపులో పనిలో పెట్టుకున్నాడు.కొద్దిరోజుల పాటు నమ్మకంగా పని చేశారు.అయితే దురాశతో ఇద్దరు కలిసి కైరా చైన్ గోదాం నుంచి వస్తువులను అక్రమంగా తర లించి డబ్బులను సంపాధించుకుంటున్నారు.దీంతో శ్రావణ్ కుమార్‌కు అనుమానం వచ్చి ఇద్దరిని ప్రశ్నించారు.ఎంతకు చెప్పకపోవడంతో స్థానిక మంగళ్‌హాట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.డిటెక్టవ్ ఇన్‌స్పెక్టర్ మహేష్,తన క్రైం బృందంతో ఆకాష్‌కుమార్, పి యూష్‌లను అదుపులోకి తీసుకుని విచారించగా చేసిన నేరా న్ని ఒప్పుకున్నారు.ఆకాష్‌కుమార్ వద్ద నగదు 2లక్షలు, పియూష్ వద్ద 3లక్షల నగదుతోపాటు 2సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.వివిధ వస్తువుల రూపంలో12లక్షల రూపాయల విలువ సోత్తును స్వాధీనం చేసుకున్నారు.ఇద్దరుపై కేసు నమో దు చేసి రిమాండ్‌కు తరలించారు.ఈ కేసును మంగళ్‌హాట్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మార్కోగిన అయ్యప్ప నామస్మరణం

నార్సింగి, నవంబరు 26 ప్రభాతవార్త : కలియుగ ప్రత్యక్ష దైవమైన హరిహర తనయుడు అయ్యప్ప నామ స్మరణంతో



మడేలేశ్వర స్వామిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే పల్లా

మడేలేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే పల్లా

చేర్యాల, నవంబరు 26, ప్రభాతవార్త : పట్టణంలో ఐదు రోజులుగా మడేలేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు జరుగుతున్న సందర్భంగా మంగళవారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు ఆహ్వానించి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రజక కుల ఆరాధ్య దైవం అయిన మడేలేశ్వర స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు, బిఆర్ఎస్ నాలుగు మండలాల యూత్ ఇన్‌చార్జి శివగారి అంజయ్య, రాచకొండ శ్రీను, తుమ్మలపల్లి కనకయ్య, బసవరాజు యాదగిరి, ఎర్రోళ్ళ పరశురాములు, రాచకొండ సత్యం, బసవరాజు శ్రీశైలం, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల్ నర్సయ్య, అంకుగారి శ్రీధర్‌రెడ్డి, కౌన్సిలర్ మంగోలు చంటి , పెడుతల ఎల్లారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అనంతుల మల్లేశం, పట్టణ అధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వర్‌రావు, వడ్లకొండ శ్రీనివాస్,వకులభరణం నరసయ్య, కూరపాటి మధుసూదన్, పచ్చిమడ్ల సిద్దిరాములు, గదరాజు చందు, చింతల పర్శరాములు, పాక పర్శరాములు, ఎన్నారెడ్డి యాట, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

దూమ్మిట్ట జెడ్పీహెచ్ఎస్‌లో రాజ్యాంగ దినోత్సవం

హెచ్ఎంకు నమూన రాజ్యాంగాన్ని అందిస్తున్న విద్యార్థులు

దూమ్మిట్ట, నవంబరు 26, ప్రభాతవార్త : నవంబరు 26 రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా దూమ్మిట్ట జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మంగళవారం రాజ్యాంగ దినోత్సవాన్ని వివిధ కార్యక్రమాల ద్వారా ఘనంగా నిర్వహించారు. డా.బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసిన అనంతరం ప్రాథమిక హక్కుల, వ్యక్తుల ప్రాథమిక విధులపై ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించి గెలిచినవారికి బహుమతులు అందజేశారు. 9వ తరగతి విద్యార్థులు నమూన రాజ్యాంగాన్ని తయారు చేసి ప్రదానోపాధ్యాయులుకు అందజేవారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిహెచ్.వెంకటయ్య, శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, రాజిరెడ్డి, సులోచన, భాస్కర్, సతీష్‌కుమార్, జరీనసుల్తానా తదితరులు పాల్గొన్నారు.

భూసేకరణకు రైతులు సహకరించాలి : ఆర్డీవో

మాట్లాడుతున్న ఆర్డీవో రాంమూర్తి

అక్కన్నపేట, నవంబరు 26, ప్రభాతవార్త : గౌరవెల్లి ప్రాజెక్టు నుండి నీటిని ఇతర ప్రాంతాలకు తరలించేందుకు నిర్మాణం చేసే కాల్వల నిర్మాణానికి రైతులు సహకరించాలని ఆర్డీవో రాంమూర్తి కోరారు.మంగళవారం రోజున మండలంలోని జనగామ గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా వస్తున్న కాల్వల పట్ల రైతులకు ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఎసిపి వాసాల సతీష్,తహసీల్దార్ అనంతరెడ్డితో పాటు ఆయా శాఖల అధికారులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

దీక్షా దివస్‌ను విజయవంతం చేద్దాం : ఎమ్మెల్సీ

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి

బిఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈనెల 29న సిద్దిపేటలో దీక్షా దివాస్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడానికి సన్నాహక సమావేశం నిర్వహించినట్లు ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, పార్టీ నాయకులు వంటేరు ప్రతాప్‌రెడ్డిలు తెలిపారు. మంగళవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బిఆర్ఎస్ అధినేత,మాజీ సిఎం తెలంగాణ వచ్చుదో.. కెసిఆర్ చచ్చుదో అని నిర్ణయం తీసుకొని నవంబరు 29న దీక్షకు దిగారాని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు అనాడు దీక్ష బలమైర పునాది వేసిందని గుర్తు చేశారు.29న దీక్షా దివాస్‌ను మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు నాయకత్వంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. పవిత్రమైన దినం దీక్షా దివాస్ అన్నారు. 9.30కి తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం రంగధాంపల్లి చౌరస్తాలోని అమవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరుగుతుందన్నారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. దీక్షా దివాస్ కార్యక్రమంలో జిల్లాలోని ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు,పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. తెలంగాణ సాధించిన కీర్తి సిద్దిపేటకు దక్కిందన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు రాధాకృష్ణశర్మ, కడవెర్గు రాజనర్సు, మాదాసు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సిఎం సలహాదారు నరేందర్‌రెడ్డికి సన్మానం

సిద్దిపేట రూరల్, నవంబరు 26, ప్రభాతవార్త : సిఎం సలహాదారులు వేము నరేందర్‌రెడ్డిని సిద్దిపేటకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం మంగళవారం హైదారాబాద్‌లోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగాకలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం జిల్లాతోపాటు సిద్దిపేట నియోజకవర్గ పార్టీ పరిస్థితులను వేము నరేందర్‌రెడ్డి అడిగి తెలుసుకున్నట్లు దరిపల్లి చంద్రం తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో పేదల, రైతుల, మహిళల సంక్షేమానికి అమలువుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వేము నరేందర్‌రెడ్డి సూచించినట్లు చంద్రం తెలిపారు. సిద్దిపేట నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేసేలా సైనికుల్లా పని చేయాలని వివరించినట్లు తెలిపారు.

రాంచంద్రారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన వెంకటయ్య

కొండపాక, నవంబరు 26, ప్రభాతవార్త : దొమ్మట మాజీ ఎమ్మెల్యే దొమ్మట రాంచంద్రాదరెడ్డి రెండు రోజులు క్రితం అనారోగ్యంతో మృతి చెందగా అంత్యక్రియలను ఆయన స్వగ్రామంలో సోమవారం నిర్వహిచారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య రాంచ ంద్రారెడ్డి కుటుంబ సభ్యులను మంగళవారం పరామర్శించారు. రాంచ ంద్రారెడ్డితో ఆయనకు ఉన్న సన్నిహితం గురించి గుర్తు చేసుకున్నారు. రాంచంద్రారెడ్డి తనకు రాజాకీయ గురువు అని అన్నారు. ఆయన మృతి చెందటం బాధాకరమన్నారు.

అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

సిద్దిపేటలో రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం



మునిగడపలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న దృశ్యం

దేశానికి గుండెకాయ భారత రాజ్యాంగం

రాజ్యాంగ దినోత్సవంలో కెవిపిఎస్ సిద్ది పేట జిల్లా ఉపాధ్యక్షుడు మరాటి కృష్ణమూర్తి

హుస్నాబాద్ రూరల్, నవంబరు 26, ప్రభాతవార్త

పట్టణంలోని మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పాఠశాల డైరెక్టర్లు కె.రవిందర్, షాజు థామస్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళేలర్పించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు అబ్దుల్‌మన్నన్ విద్యార్థు లతో రాజ్యాంగ పరిరక్షణ ప్రమాణాన్ని చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో...

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీకళాశాలలో 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయగిరి భిక్షపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ విభాగం తరుపున డాక్టర్ అనిత, అధ్యాపకులు కుమారస్వామి, డాక్టర్ సభిఫాతిమా, డాక్టర్ అనిల్‌కుమార్, సుధామాధురి, రాజ్యలక్ష్మి, బాలరాజు, చుక్క రమేష్, శ్రీనివాస్ ఉన్నారు.

మిట్టపల్లిలో...

సిద్దిపేట అర్బన్, నవంబరు 26, ప్రభాతవార్త :మండలపరిధిలోని మిట్టపల్లి గ్రామంలో మంగళవారం ప్రజాపాలన ప్రజా విజయోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం భారత రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మండల ఎంపిఓ వేణుగోపాల్‌రావు, పంచాయతీ కార్యదర్శి విజయ్‌కుమార్, పిఎసిఎస్ చైర్మన్ చింతల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మీనారాయణ, దుర్గయ్యగౌడ్, వెంకటరెడ్డి, కనకయ్య, నరసింహులు, బీరం మల్లేశం యాదవ్, కారోబార్ వేణుగోపాల్‌రెడ్డి, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ కనకయ్య, ఉపాధి హామీ కూలీలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎర్రవల్లిలో...

మర్కుక్, నవంబరు 26 (ప్రభాతవార్త): 75వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మర్కుక్‌మండలం ఎర్రవల్లి గ్రామంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పిఎసిఎస్ వైస్ చైర్మన్ కమ్మరి బాలరాజు, మాజీ ఎంపిటిసి ధనలక్ష్మి కృష్ణ, నాయకులు గీసు మల్లేశం మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ కృషిని, ఆయన త్యాగాన్ని గుర్తుచేసుకొని రాజ్యాంగ పరిరక్షణలో తమవంతు భాగస్వాములం అవుతామని, ప్రజాస్వామ్యం మనుగడలో భారత రాజ్యాంగం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. దేశానికి ఆత్మ వంటి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగలి లక్ష్మయ్య, గోద బాబు, మొండి రమేష్, కమ్మరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజ్ఞాపూర్‌లో...

గజ్వేల్, నవంబరు 26 (ప్రభాతవార్త): గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధి ప్రజ్ఞాపూర్‌లో మంగళవారం 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని ప్రజ్ఞాపూర్ అంబేద్కర్ సంఘం, జైభీమ్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఎఫ్ గజ్వేల్ మండల అధ్యక్షుడు సల్ల శ్రీనివాస్, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ సర్దార్‌ఖాన్ దళిత సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ప్రజ్ఞాపూర్‌లో అంబేద్కర్‌విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

ఎర్రవల్లిలో...

ఈ కార్యక్రమంలో ప్రజ్ఞాపూర్ అంబేద్కర్ సంఘం నాయకులు డాకని బిక్షపతి, ఈది దుర్గయ్య, గుండ్ర నర్సింలు, ఈది శివులు, నర్సి చంద్రయ్య, ఈది యాదగిరి, గుండ్ర సాయిలు, రాజు, ప్రభు,గుండ్ర యాదగిరి, చిత్ర ఆర్ట్స్ నర్సింలు, నర్సి స్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదగిరి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నక్క రాములుగౌడ్, మండల మైనార్టీ నాయకుడు అజ్గర్, గుండు లక్ష్మణ్, దళిత సంఘాల నేతలు పాల్గొన్నారు.

మునిగడపలో...

జగదేవ్‌పూర్, నవంబరు 26 (ప్రభాతవార్త): భారత రాజ్యాంగం దేశానికి గుండెకాయలాంటిదని కెవిపిఎస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు మరాటి కృష్ణమూర్తి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మునిగడప గ్రామంలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ దేశానికి ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా రాజ్యాంగాన్ని రూపొందించి అందించారన్నారు. కార్యక్రమంలో గ్రామ మాజీ ఎంపిటిసి బాలయ్య, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మరాటి వెంకటస్వామి, నాయకులు పంచెద్దుల ప్రసాద్, కెవిపిఎస్ నాయకుడు మరాటి ఐలయ్య, బిఆర్ఎస్ నాయకుడు కొలిచెలిమి ఐలయ్య, ఏఎంసి మాజీ డైరెక్టర్ బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

కుకునూరుపల్లిలో...

కొండపాక, నవంబర్ 26, ప్రభాతవార్త : 75వ రాజ్యాంగ దినోత్సం సందర్భంగా కుకునూరుపల్లిలో బిఎస్‌పి ఆధ్వర్యంలో మంగళవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆశని కనక ప్రసాద్, కర్ణాకర్, హరికృష్ణ, మధు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న జనగామ ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి

కిష్టంపేటలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

కొమురవెల్లి, నవంబరు 26, ప్రభాతవార్త : మండల పరిధిలోని కిష్టంపేట గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా మంగళవారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మన ఊరు పనుల జాతర కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలో చేపట్టిన ఫార్మ్ పాండ్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.కార్యక్రమంలో తహశీల్దార్, ఎంపిడిఓ, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు, కూలీలు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

-ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి

గజ్వేల్ టౌన్, నవంబరు 26 (ప్రభాతవార్త): కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాత్మగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకాన్ని గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి అన్నారు. మంగళవారం గజ్వేల్ మండలం అక్కారం గ్రామంలో రైతు రామాగౌడ్‌కు చెందిన వ్యవసాయ పొలం వద్ద పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ యాదవరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న కుటుంబానికి కనీసం వంద రోజుల ఉపాధిని ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఈ పథకంలో నీటి నిల్వలు, కుంటలు, మొక్కలు నాటుట, రోడ్ల నిర్మాణం తదితర పనులను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉపాధిహామీ కూలీకి వేతనం రూ.211 కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా హార్టికల్చర్ అధికారిణి, గజ్వేల్ ఎంపిడివో శ్రవణ్, మాజీ సర్పంచ్ బాలచంద్రం, ఏఎంసి డైరెక్టర్ అక్కారం యాదగిరి, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ఉపాధిహామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

అక్కారంలో ఉపాధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి

ఆశ వర్కర్లకు సిఐటియు సభ్యత్వం అందజేస్తున్న మరాటి కృష్ణమూర్తి

సిఐటియు సభ్యత్వం తీసుకున్న ఆశ వర్కర్లు

మర్కుక్, నవంబరు 26 (ప్రభాతవార్త): మండలంలోని ఎర్రవల్లి, శివారు వెంకటాపూర్, నర్సన్నపేట గ్రామాలకు చెందిన ఆశ వర్కర్లు మంగళవారం సిఐటియు జిల్లా నాయకుడు మరాటి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో సిఐటియు యూనియన్‌లో సభ్యత్వంతీసుకున్నారు. ఈ సందర్భంగా మరాటి కృష్ణమూర్తి మాట్లాడుతూ ఆశ వర్కర్లకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని, అలాగే వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలపై సిఐటియు నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. సిఐటియులో చేరిన వారిలో ఆశ వర్కర్లు పొట్టోళ్ల భాగ్య, పెద్ది లక్ష్మి, కొరివి నవనీతలు ఉన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకుడు పొట్టోళ్ల దాసు పాల్గొన్నారు.

సమగ్ర శిక్షా ఉద్యోగుల నిరసన

వర్గల్, నవంబరు 26 (ప్రభాతవార్త):

తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం వర్గల్ మండల శాఖ ఆధ్వర్యంలో ఉద్యోగులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, తక్షణమే పేస్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఎస్‌యుఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దుండిగల్ యాదగిరి, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి డి.నవీన్‌కుమార్‌తో పాటు వర్గల్ మండల శాఖ సమగ్ర శిక్షా ఉద్యోగులు పాల్గొన్నారు.

వర్గల్‌లో నిరసన తెలుపుతున్న సమగ్ర శిక్షా ఉద్యోగులు

ప్రజాపాలన సంబరాలలో పాల్గొన్న ప్రత్యేకాధికారి, ఎంపిడివో

ఘనంగా ప్రజాపాలన విజయోత్సవ సంబరాలు

జగదేవ్‌పూర్, నవంబరు 26 (ప్రభాతవార్త): మండలకేంద్రంతో పాటు అన్ని గ్రామపంచాయతీల్లో ప్రజాపాలన విజయోత్సవ సంబరాలను గ్రామ పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేకాధికారుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో గ్రామానికి పారిశుద్ధ్య కార్మికునిగా మంచిగా సేవలు అందించి గుర్తింపు పొందిన వ్యక్తిని, అదేవిధంగా హరితహారంలో మొక్కలను సంరక్షించే బాధ్యతలో కీలక పాత్ర వహించిన హరిత సైనికున్ని, ఉపాధిహామీ పథకంలో వంద రోజులు పని దినాలను సద్వినియోగం చేసుకున్న కూలీని శాలువాలతో ఘనంగా సన్మానించారు. మండల పరిధిలోని రాయవరం గ్రామంలో ప్రజాపాలన సంబరాలలో మండల ప్రత్యేకాధికారి వినయ్‌కుమార్, ఎంపిడివో బి.యాదగిరితో కలిసి పాల్గొని పారిశుద్ధ్య కార్మికున్ని, హరిత సైనికున్ని, ఉపాధి కూలీలను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన ఏర్పడి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా విజయోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించడం జరిగింద, ఉపాధిహామీలో భాగంగా ప్రతి గ్రామంలో ఒక పనిని ప్రారంభించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి బాలేషంగౌడ్, జగదేవ్‌పూర్ మాజీ ఎంపిటిసి కొత్త కవిత, మాజీ సర్పంచ్ లక్ష్మి శ్రీనివాస్‌రెడ్డి, మండల పంచాయతీ అధికారి ఖాజా మొహినొద్దీన్, పంచాయతీ సిబ్బంది బాలయ్య, వివిధ గ్రామాల ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు, కూలీలు పాల్గొన్నారు.

వికలాంగ కూలీలకు సన్మానం

వికలాంగులను సన్మానం చేస్తున్న దృశ్యం

అక్కన్నపేట, నవంబరు 26, ప్రభాతవార్త : మండలంలోని చౌటకుంట గ్రామ పంచాయతీలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంగళవారం రోజున మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి పథకంలో వంద రోజుల పనిని పూర్తి చేసుకున్న వికలాంగులకు పంచాయతీ కార్యదర్శి సుచరిత ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ ఎస్టిసెల్ జిల్లా అధ్యక్షులు రాజునాయక్ హాజరయ్యారు.ఈ సందర్భంగా రాజునాయక్ మాట్లాడుతూ చడా బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతోనే ప్రతీఒక్కరు హక్కులను పొందుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు లింగంపల్లి సారయ్య,మాలోతు శంకర్‌నాయక్,భూక్య కొమురెల్లి, ఊర్య, బాల్య తదితరులు ఉన్నారు.

బిఆర్ఎస్‌వి ఆధ్వర్యంలో విద్యార్థినికి ఘన నివాళులు

సిద్దిపేట అర్బన్, నవంబరు 26, ప్రభాతవార్త : కొమురంభీం అసిఫాబాద్ వాంకిడి గిరిజన బాలికల పాఠశాలలో గత నెల 31న కలుషితమైన ఆహారం తిని అనారోగ్యానికి గురై నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన విద్యార్థి శైలజ మృతి పట్ల సిద్దిపేట జిల్లా బిఆర్ఎస్‌వి విభాగం నాయకులు మంగళవారం సంతాపం వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని పాత బస్టాంటు అంబేద్కర్ సర్కిల్ వద్ద శైలజ ప్లెక్సీకి బిఆర్ఎస్‌వి ఆధ్వర్యంలో ఘణంగా నివాళులర్పించి సంతాపం తెలిపారు. శైలజ మరణం ముమ్మాటికి ప్రభుత్వ హత్యగానే బిఆర్ఎస్‌వి భావిస్తుందన్నారు. విద్యార్థి మరణానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. గత 11 నెలల నుంచి ప్రభుత్వ అసమర్థత పాలన వలన 43 మంది విద్యార్థులు మరణించారని తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్‌వి నాయకులు రెడ్డి యాదగిరి, గుజ్జ రాజు, బండి శ్రీకాంత్, ఇరుగంటి రమేష్, వ్యాటు ప్రశాంత్, సాయిచరణ్, వల్లెపు సంపత్, పడిగే లింగం, పిట్ల రాకేష్, నాగరాజు పాల్గొన్నారు.

పేదలకు వరం ఉపాధి హామీ పథకం

దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎస్‌సి, ఎస్‌టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

దుబ్బాక, నవంబరు 26, ప్రభాతవార్త:

ఫాంపౌండ్ నిర్మించుకోవాడంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం దుబ్బాక మండల పరిధిలోని హబ్సీపూర్ గ్రామంలో జాతీయ ఉపాధి హామి పథకంలో భాగంగా రైతు పొలంలో ఫాంపౌండ్ నిర్మాణంతో పాటుగా గ్రామంలో రూ.10లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులను ఎస్‌సి, ఎస్‌టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామి పథకం పేదలకు ఒక గొప్ప వరమన్నారు. ఉపాధి హామి పథకంలోని నిధులను వినియోగించుకుని రైతులు ఆర్థికంగా ఎదుగాలని తెలిపారు. ఫాంపౌండ్ నిర్మాణంతో రైతులు నీటిని నిల్వ చేసి అధిక దిగుబడిని సాధించ వచ్చన్నారు. అలాగే ఉపాధి హామి పథకంలో భాగంగా ఎక్కువ రోజులు పనిచేసిన దుర్గవ్వ, వనసంరక్షకుడు రాములు, సానిటేషన్ బాబులను ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి, ఎస్‌సి, ఎస్‌టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కలసి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు బానల శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ శేర్ల కైలాసం, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు రాంచంద్రరెడ్డి, అధికారులు ఏపీడీ శివాజీ, ఎంపిడిఓ భాస్కరశర్మ, తహసీల్దార్ సంజయ్‌కుమార్, ఏపీఓ శాంసుందర్‌రెడ్డి, టీఏ మహేందర్, ఈసీ చంద్రం, పంచయతీ కార్యదర్శి వజ్రవ్వ, ఎస్ఏ స్వరూపా, మాజీ ఎంపిపి ఆస్క రవి, అబ్బురి రాజలింగం గౌడ్, గన్నె భూంరెడ్డి, ఆస యాదగిరి, ఆస స్వామి, శ్రీకాంత్, కిషన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షుడు జోగు పోషయ్య, మండల ఎస్‌సి సెల్ అధ్యక్షుడు మల్లి కనకరాజు, యూత్ అధ్యక్షుడు కొక్కడగల్ల రామేష్, కిసాన్ సెల్ అధ్యక్షుడు మల్లి స్వామి, మాజీ సర్పంచ్ అస్క శ్రీనివాస్, నర్సయ్య, సంజీవ్, బాబు, బాస్కర్, చంద్రం నాయకులు పాల్గొన్నారు.

ఫాంపౌండ్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎస్, ఎస్‌టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

వందపడకల అసుపత్రి సందర్శన....

దుబ్బాక పట్టణ పరిధిలోని వంద పడకల ఆసుపత్రిని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎస్‌సీ, ఎస్‌టీ కమిషనర్ చైర్మన్ బక్కి వెంకటయ్య కలసి సందర్శించారు. ఆసుపత్రిలో రోగులతో వైద్య సదుపాయాలు ఎలా ఉన్నాయి అ

రోడ్డు నిర్మాణానికి భూమి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ

నారాయణఖేడ్ టౌన్, నవంబరు 26, ప్రభాతవార్త: మండల పరిధిలోని తుర్కపల్లి గ్రామంలో 2 కోట్ల 70లక్షల రూపాయలతో నిర్మించే బిటి రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మంగళవారం భూమి పూజ నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ తుర్కపల్లి నుంచి వయా పోతనపల్లి నుంచి పలుకు తండా, కడ్పల్ వరకు 2 ఓట్ల 70 లక్షల రూపాయలతో బిటి రోడ్డును నిర్మించనున్నామన్నారు. గ్రామంలో 5 లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాకేష్‌కుమార్ శెట్కార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తాహెర్, జహీరాబాద్ పార్లమెంట్ మాజీ ఉపాధ్యక్షులు వినోద్ పాటిల్, మాజీ ఉపాధ్యక్షుడు రమేష్‌చౌహాన్, నాయకులు పండరిరెడ్డి, యాదవరెడ్డి,తుర్కపల్లి, పోతన్‌పల్లి,కడ్పల్ ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

బిటి రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే శ్రీకారం

రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుడుతున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నిజాంపేట్, నవంబరు 26, ప్రభాతవార్త: మండల పరిధిలోని పోచ్చట్ పల్లి గ్రామంలో బిటి రోడ్డు నిర్మాణానికి మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ పిడబ్లుడి రోడ్డు నుంచి పూచ్చట్‌పల్లి వరకు, నిజాంపేట్‌లో 1 కోటి 70లక్షల రూపాయలతో బిటి, సిసి రోడ్లును నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్‌కుమార్ శెట్కార్, డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, నారాయణఖేడ్, నిజంపూట్ మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు తాహెర్, శంకర్‌గౌడ్, జహీరాబాద్ పార్లమెంట్ మాజీ ఉపాధ్యక్షులు వినోద్ పాటిల్, నాయకులు రమేష్ చౌహాన్, పండరి రెడ్డి, కిషన్‌నాయక్, లింగారెడ్డి, రాధా కిషన్ సేట్, గోలి రాములు సేట్, దస్తయ్య, ఆయా శాఖల అధికారులు, పోచ్చట్‌పల్లి, నిజాంపేట్ గ్రామాల ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

కెజివిబిలో సహపంక్తి భోజనం చేసిన అధికారులు

న్యాల్‌కల్, నవంబరు 26, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను మంగళవారం మండల ప్రత్యేక అధికారి,లేబర్ శాఖ డిప్యూటీ కమిషనర్ రవీందర్‌రెడ్డి మండల అధికారులతో కలిసి సందర్శించారు. పాఠశాల పరిసరాలు, వంటగది, తరగతి గదులను, స్టాక్ రూంలను అధికారులు పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై అధికారులు ఆరా తీశారు. 10వ తరగతి విద్యార్థులు అధికారులు పలు సూచనలు చేశారు. క్రమశిక్షణతో విద్యను అందుకుని వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ భూపాల్ ఎంపిడిఓ కవలాస్ రాజశేఖర్, ఎంపిఓ సురేష్ ఎఎస్ఓ శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

అభయాంజనేయస్వామిని దర్శించుకున్న చైర్మన్

కంది, నవంబరు 26, ప్రభాతవార్త: మండల పరిధిలోని వడ్డేనగూడా తండాలో నిత్యపూజలందుకుంటున్న అభయాంజనేయస్వామి ఆలయాన్ని మంగళవారం సంగారెడ్డి మార్కెట్ కమిటి చైర్మన్ రథోడ్ రామ్‌చందర్ నాయక్ దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న చైర్మన్ రామ్‌చందర్ నాయక్‌ను ఆలయ కమిటి బాధ్యులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా చైర్మన్ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు చైర్మన్‌కు ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందించి శాలువాతో సత్కరించారు. పూజా కార్యక్రమాల అనంతరం చైర్మన్ రామ్‌చందర్ నాయక్ ఆలయ పరిసరాల్లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఇస్మాయిల్ ఖాన్ పేట్ మాజీ సర్పంచ్ గోనెల రఘు, కాంగ్రెస్ నాయకులు షేక్ కుమార్, వడ్డనగూడా తండా నాయకులు మోతిలాల్ నాయక్, మాజీ సర్పంచ్, వార్డె మాజీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలి : ఆదర్శ్‌రెడ్డి

మాట్లాడుతున్న బిఆర్ఎస్ నేత ఆదర్శ్‌రెడ్డి

రామచంద్రాపురం, నవంబరు 26, ప్రభాతవార్త: ఈ నెల 29వ తేదీన మాజీ మంత్రులు హరీష్‌రావు, కెటిఆర్‌ల పిలుపు మేరకు నిర్వహించే దీక్ష దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ నేత వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి అన్నారు. దీక్ష దివస్ కార్యక్రమం నిర్వహణపై మంగళవారం నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆదర్శ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ సాధనకు నాడు చేసిన ఉద్యమాన్ని గుర్తు చేసుకుంటూ దీక్ష దివస్‌ను ఘనంగా జరుపుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో దీక్ష దివస్ జిల్లా ఇంచార్జి, మాజీ రాష్ట్ర ఉద్యోగుల సంఘం నాయకులు దేవిశ్రీ ప్రసాద్, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, కొనింటి మాణిక్‌రావు, మాజీఎమ్మెల్యేలు చంటి క్రాంతికిరణ్, మహారెడ్డి భూపాల్‌రెడ్డి, రామచంద్రాపురం మాజీ కార్పోరేటర్ తొంట అంజయ్య, తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరడ్డి, వైస్ చైర్మన్ రాములుగౌడ్, జిన్నారం మాజీ జడ్పీటిసి సభ్యులు బాల్‌రెడ్డి, ఉద్యమకారులు, నాయకులు వెంకటేష్‌గౌడ్ పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా బతకాలి : ప్రిన్సిపాల్

రామాయంపేట మున్సిపాలిటీ, నవంబరు 26, ప్రభాతవార్త : ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా బతకాలని రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ హిమజ్యోతి తెలిపారు. మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో రాజనీతి శాస్త్రం లెక్చరర్ శ్రీశైలంను శాలువాలతో సత్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగం ఏర్పడిందన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్‌ను ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి బాలాగౌడ్, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లెక్చరర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

గురుకుల బాలికల పాఠశాలలో మాట్లాడుతున్న ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి

సంగారెడ్డిలో రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్న న్యాయవాదులు

సంగారెడ్డిలో రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్న బిజెపి నాయకులు

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

జహీరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త: పాఠశాలస్థాయి నుంచే విద్యార్థులు భారత రాజ్యాంగం, చట్టాలపై అవగాహన ఉండాలని న్యాయవాదులు సూచించారు. మంగళవారం పట్టణంలోని విద్యాభారతి హైస్కూల్‌లో రాజ్యాంగ, లా దినోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు న్యాయ విజ్ఞానంపై న్యాయవాదులు రుద్రయ్య, సోమశేఖర్, రాఘవేందర్ నాయక్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ టి.కృష్ణారెడ్డి, ప్రిన్సిపాల్ స్నేహలత, ఉపాధ్యాయులు శ్రీహరరి, లక్ష్మిసాహితీ, రూపరాణి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సమతా సైనిక్‌దళ్ ఆధ్వర్యంలో...

జహీరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త: భారత 75వ రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని మంగళవారం పట్టణంతోపాటు నియోజకవర్గలోని ఆయా మండలాల్లోని పాఠశాలలు, ఆయా సంస్థల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో రంజోల్ బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవాన్నిపురష్కరించుకుని అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపన్యాసాలు, పాటల పోటీలు నిర్వహించారు. రాజ్యంగ పాటలపై విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు సభికులను సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జహీరాబాద్ పట్టణ ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ సమాజంలో కొనసాగుతున్న నేరాలపై, స్త్రీలు సమస్యలకు గురయితే వెంటనే 100కు కాల్ చేయాలని సూచించారు. సమతా సైనిక్ దళ్ నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులు, విదులు, ఆదేశిక సూత్రాలు గత 75 సంవ్సరాలుగా నిరుపేదలకు అందడం లేదని విచారం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఏ దీపిక, యు శరణప్ప, ఉపాధ్యాయులు, సమతా సైనిక్‌దళ్ ప్రధానకార్యదర్శి బాలరాజు, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కర్ణం రవికుమార్, జహీరాబాద్ డివిజన్ అధ్యక్షులు రాములు, ఉపాధ్యక్షులు దిలీప్, కోశాధికారి కొనేటి నరసింహులు, ఆర్గనైజింగ్ కార్యదర్శి యాదగిరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీసుసిబ్బంది పాల్గొన్నారు.

లింగంపల్లి మండలంలో...

చౌటకూరు, నవంబరు 26, ప్రభాతవార్త: మండల పరిధిలోని లింగంపల్లి, చక్రియాల్ గ్రామాల్లో మంగళవారం 75వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. పాఠశాల విద్యార్థులు, గ్రామస్థులు రాజ్యాంగ పీఠికను చదివి ప్రతిజ్ఞ చేశారు. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు, మండల అధ్యక్షులు బి రాజు, ఉప్పరి దేవదాస్‌ల ఆధ్వర్యంలో సాగిన ఆయా కార్యక్రమాల్లో మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు ఎస్ భూమయ్య, పంచాయతీ కార్యదర్శి సూలామతి, వార్డు మాజీ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, కెవిపిఎస్ నాయకులు బి మొగులయ్య, బి కృష్ణయ్య, ఎం పవన్ కుమార్, పంచాయతీ కార్యదర్శి నరసింహులు, ప్రధానోపాధ్యాయులు మోతిలాల్, ఉపాధ్యాయులు రవీందర్, గ్రామ అంబేద్కర్ సంఘం నాయకులు చిటుకుల శ్రీనివాస్, బోడపట్ల ఆనందం, జోగు ప్రభాకర్, వన్నాపురం ఆంజనేయులు, చిటుకుల పాపయ్య, మద్దికుంట నర్సింలు, భానూరి గోపాల్, పంచాయితీల పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డిలో...

సంగారెడ్డి, నవంబరు 26, ప్రభాతవార్త: సంగారెడ్డిలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం న్యాయవాదులు 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బార్ కౌన్సిల్ సభ్యులు కిరణ్ పాలకుర్తిని బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి న్యాయవాదులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు కిరణ్ పాలకుర్తి వివిధ న్యాయపరమైన అంశాలపై న్యాయవాదులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో న్యాయవాద పరిషత్ రాష్ట్ర, జిల్లా విభాగం నాయకులు రాంరెడ్డి, విఠల్‌రెడ్డి, అంబరీష్, మహేష్, సంగారెడ్డి అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, పాల్గొన్నారు.

జహీరాబాద్ పాఠశాలలో మాట్లాడుతున్న న్యాయవాదులు

బిజెపి అధ్వర్యంలో...

సంగారెడ్డి టౌన్, నవంబరు 26, ప్రభాతవార్త: 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాణ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి రాజ్యంగ పుస్తకాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎడ్ల రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు పోచారం రాములు, వెంకట నరసింహారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు మందుల నాగరాజు, కసిని వాసు, అసెంబ్లి కో-కన్వీనర్ మల్లేశం, శ్రీనివాస్ గుప్తా, జిల్లా కార్యాలయ కార్యదర్శి దోమల విజయకుమార్, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి, గౌడ్ జిల్లా కార్యదర్శి ఎల్లన్న పట్టణ అధ్యక్షులు ద్వారకా రవి, నరేష్, నాయకోటి రాములు, శ్రీనివాస్‌రెడ్డి, శివ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌డిఓకు వినతి పత్రం అందచేస్తున్న కార్మికులు

ఆర్డీఓ కార్యాలయం ముందు కార్మికుల నిరసన

జహీరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు, ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ మంగళవారం కార్మిక సంఎఘాల పిలుపు మేరకు సిఐటియు ఆధ్వర్యంలో ఆర్‌డిఓ కార్యాలయం ముందు ఆయా కంపెనీల కార్మికులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మహిపాల్ మాట్లాడుతూ కార్మిక హక్కులను హరిస్తూ కేంద్ర ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. కార్మిక చట్టాలను కుదించి 4 లేబర్ కోడ్ లను తెచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. 4 లేబర్ కోడ్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు వివిధ పరిశ్రమల, రంగాల ప్రధాన కార్యదర్శులు, నాయకులు రాజిరెడ్డి, గణేష్, వంశి, నరేష్,మోహన్,సంజీవ్ పాల్గొన్నారు.

పెద్దచింతకుంటలో ఉపాధి హామీ పనుల ప్రారంభం

పనుల జాతర కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

నర్సాపూర్ రూరల్, నవంబర్ 26, ప్రభాతవార్త: నర్సాపూర్ మండలం పెద్దచింతకుంట గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం మన ఊరిలో పనుల జాతర కార్యక్రమాన్ని ప్రారంభించిన నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునితాలక్ష్మారెడ్డి మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా గుండె వీరయ్య పొలంలో హార్టికల్చర్(జామ చెట్ల పెంపకం) పనులు ప్రారంభోత్సవాన్ని కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, మధులత యంపిడిఓ, మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ వైస్ చైర్మన్ నయిమోద్దీన్ ఏపిఓ అంజిరెడ్డి ఈసీ ముజీబ్, మాజీ సర్పంచ్లు శివకుమార్, జితేందర్‌రెడ్డి, రవి, శివకుమార్, నాయకులు మన్సూర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు భోగ శేకర్, పాల్గొన్నారు.

చిన్నశంకరంపేటలో...

చిన్నశంకరంపేట,నవంబరు 26,ప్రభాతవార్త: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం మన ఊరిలో పనుల జాతర కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఖాజాపూర్,టీ మాందాపూర్,కొర్విపల్లి, అంబాజీపేట, సూరారంలలో ఎన్ఆర్జిఎస్ ద్వారా చేపట్టే పశువులపాక, వర్షం నీరు శుద్ధి పనులకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దామోదర్, ఏపీవో రాజ్ కుమార్, సంపత్, పంచాయతీ కార్యదర్శి ప్రబాకర్ తదితరులు పాల్గొన్నారు.

బిటి రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే శ్రీకారం

సిర్గాపూర్, నవంబరు 26, ప్రభాతవార్త: మండల పరిధిలోని గోసాయ్‌పల్లి గ్రామంలో పిడబ్లుడి రోడ్డు నుంచి గోసాయ్‌పల్లి గ్రామం వరకు 1 కోటి 79 లక్షల రూపాయలతో నిర్మించే బిటి రోడ్డు, సిర్గాపూర్‌లో బిసి కాలనీలో సిసి రోడ్డు నిర్మాణాలకు ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మంగళవారం భూమి పూజనిర్వహించిన పనుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ కుమార్ శెట్కార్, డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు రమేష్‌చౌహాన్, వినోద్ పాటిల్, పండరిరెడ్డి, కిషన్‌నాయక్, యాదవ్‌రెడ్డి, స్వప్న శంకరయ్య, కృష్ణ, అజీమ్, నరేందర్, విఠల్, రవి, శంకర్, జలీల్, శ్యామ్ ముదిరాజ్, మోహన్‌రెడ్డి, రాంరెడ్డి, తేజారావు, భీమ్‌రావు పాటిల్, బసప్పస్వామి, వీరాచారి తదతరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే

బిటి రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుడుతున్న ఎమ్మెల్యే రోహిత్‌రావు

పాపన్నపేట, నవంబరు 26, ప్రభాతవార్త: మండల పరిధిలోని శానాయపల్లి గేటు నుంచి ఎల్లాపూర్ గ్రామం వరకు 1.50 కోట్ల సిఆర్ఆర్ నిధులతో బిటి రోడ్డు రోడ్డు నిర్మాణానికి మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు భూమి పూజ నిర్వహించి రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్‌రావు మాట్లాడుతూ ప్రజల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని గుర్తు చేశారు. ప్రజా పాలనను ఓర్వలేకనే ప్రతిపక్ష పార్టీలు బుదర చల్లే యత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. అంతకుముందు నాగ్సాన్‌పల్లి, అబ్లాపూర్ గ్రామాల్లో పలువురు బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోవింద్ నాయక్, ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, శ్రీకాంత్‌అప్ప, నర్సింలుగుప్త, నరేందర్‌గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాలెట్ పత్రాల పిటీషన్ చెల్లదన్న సుప్రీంకోర్టు

సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

భారత ఎన్నికల్లో పేపర్ బ్యాలెట్ విధానాన్ని మళ్లీ ప్రవేశపెట్టాలని కోరుతూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు మంగళవారం కొట్టివేసిందని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) అబ్దుల్ హమీద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈవీఎం ట్యాపరింగ్‌పై పిటిషనర్ వాదనలను కోర్టు తిరస్కరించిందని తెలిపారు. ఎన్నికల్లో ఓడిపోయినప్పుడు మాత్రమే ఈవీఎం విశ్వసనీయతను ప్రశ్నించే నాయకుల అస్థిరతను ఎత్తిచూపుతూ ధర్మాసనం పిటిషన్‌ను కొట్టివేసిందన్నారు. జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ పి.బి.లతో కూడిన ధర్మాసనం పిటిషనర్ డాక్టర్ కౌల్ వాదనల్లో ఎలాంటి మెరిట్‌ను కనుగొనలేదని ఈ వ్యవస్థతో రాజకీయ పార్టీకలు ఎలాంటి ఇబ్బంది లేదని జస్టిస్ నాథ్ వ్యాఖ్యానించారని తెలిపారు.

రాంపూర్‌లో నర్సరీని ప్రారంభిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మిశేషారెడ్డి

మేధావుల కృషితోనే పటిష్టమైన రాజ్యాంగం

-మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మి శేషారెడ్డి

అల్లాదుర్గం, నవంబరు 26, ప్రభాతవార్త: నాటి మేధావుల కృషి మూలంగానే పటిష్టమైన రాజ్యాంగం లభించిందని వల్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మిశేషారెడ్డి అన్నారు. మంగళవారం 75 భారత రాజ్యాంగం దినోత్సవాన్ని అల్లాదుర్గంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లో ఉపాధి హామి పథకానికి సంబంధించిన పనులను ప్రారంభించారు. రాంపూర్, సీతానగర్ గ్రామాల్లో నర్సరీలను, అల్లాదుర్గం పంచాయతీ పరిధిలో పశువుల పాకను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రత్యేక అధికారి శంకర్ మాట్లాడుతూ రాజ్యాంగానికి అనుగుణంగా ప్రతిఒక్కరూ నడుచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ చంద్రశేఖర్, ఏపిఓ సుధాకర్, ఆయా పంచాయితీ కార్యదర్శులు అనిత, తుకారాం, ప్రభాకర్, నాయకులు జిన్నా గిరిధర్‌రెడ్డి, బలరాం, బాలకిషన్, జయపాల్, బేతయ్య, క్షేత్ర సహాయకులు నర్సింలు పాల్గొన్నారు.

ప్రహరీగోడ నిర్మాణానికి చైర్మన్ భూమిపూజ

పాఠశాల ప్రహరీగోడ నిర్మాణానికి శ్రీకారం చుడుతున్న అంజయ్య

రాయికోడ్, నవంబరు 26, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ప్రహరీగోడ నిర్మాణానికి మంగళవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య స్థానిక నాయకులు, ఉపాధ్యాయులతో కలిసి భూమి పూజ నిర్వహించిన పనుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ ఎన్ఆర్ఈజిఎస్ పథకంలో 14 లక్షల రూపాయలతో ప్రహరీ గోడను నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ షరీఫ్, ఎంపిఓ అంజనీ దేవి, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ వినయ్‌కుమార్, కార్యదర్శి శివకుమార్, తాజా మాజీ సర్పంచ్ కేధార్‌నాథ్ పాటిల్, మండల అధ్యక్షులు బాలాజీ నర్సింలు, సతీష్‌కుమార్, మహాంకాళి, యేసయ్య, అంజి, సత్తయ్య, ఉపాధి హామి సిబ్బంది పాల్గొన్నారు.

అల్లాదుర్గంలో ఓటర్ జాబితా ప్రదర్శన

అల్లాదుర్గం, నవంబరు 26, ప్రభాతవార్త: మండల కేంద్రమైన అల్లాదుర్గంలో మంగళవారం ఓటర్ జాబితాను ప్రదర్శించారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆయా రాజకీయ పార్టీల నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపిడిఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల్లో వచ్చిన 296 ఓటర్లను సంబంధిత గ్రామ పంచాయితీలలో ఓటరు జాబితాలో చేర్చామన్నారు. ఈ నెల 30వ తారీఖు వరకు ఓటర్ల జాబితా ప్రదర్శించడం జరుగుతుందన్నారు. మండలంలో ఇంత వరకు 151 వార్డులలో 23వేల 352 మం ఓటర్లు ఉండగా కొత్తగా 296మంది కొత్త ఓటర్లు భర్తీ అయ్యారన్నారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి శంకర్, నాయకులు పల్లెగడ్డ నరసింహులు, బాలకిషన్, కే బ్రహ్మం, సాయిలు గౌడ్, సదానందం, రామాగౌడ్ తదితరు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాపై మాట్లాడుతున్న ఎంపిడిఓ చంద్రశేఖర్

ఘనంగా 76వ ఎన్‌సిసి దినోత్సవం

పటాన్‌చెరు, నవంబర్ 26,ప్రభాతవార్త: ఉద్బోధ క్రమశిక్షణతో కూడిన దేశంలో మనం ఏ మైలురాయినైనా అధిగమించగలమని గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీఎస్‌రావు ఉద్బోధించారు. జాతీయ క్యాడెట్ కార్ప్స్(ఎన్‌సీసీ) 76వ వ్యవస్థాపక దినోత్సవాన్ని మంగళవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఎస్‌రావు మాట్లాడుతూ, ఎన్‌సీసీ నినాదమైన ఐక్యత, క్రమశిక్షణతో క్యాడెట్లు ప్రతి అంశంలో రాణించగలుగుతారని, ఎందుకంటే వారు క్రమశిక్షణ, కష్టపడి పనిచేయడంవంటి లక్షణాలను కలిగి ఉంటారన్నారు. ఈ క్రమశిక్షణ వారి జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి బలం, ధైర్యం, ఓర్పును అందిస్తాయని చెప్పారు. మనదేశం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవ